

కొత్తగూడెంలో గణేష్ శోభయాత్రను ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు (వార్త 5లో)




# మనం
## ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 29 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


# ప్రభుత్వ పథకాలతో ప్రజల్లోకి....

- జనంలోనే బిఆర్ఎస్ అభ్యర్థులు..
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో హడావుడి
- ఖమ్మంలో పువ్వాడ ఆత్మీయ సమావేశాలు
- రేపు జిల్లాకు రానున్న కేటీఆర్
- ప్రచారం షురూ...




**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం బ్యూరో) :** ప్రభుత్వ పథకాల పేరుతో నిత్యం ప్రజల్లోనే బిఆర్ఎస్ అభ్యర్థులు ఉంటున్నారు. ముఖ్యంగా గృహలక్ష్మి పత్రాలు మంజూరు, వాటిని లబ్ధిదారులకు అందజేయడం, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజల్లోనే ఉంటున్నారు. తద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం ఉద్దేశమేంటో వివరిస్తున్నారు. ఖమ్మంలో మంత్రి పువ్వాడ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ ఖమ్మం అభివృద్ధి చేసిన పనులు, తెచ్చిన నిధులు వివరిస్తూ మరోసారి దీవిస్తే అభివృద్ధిని మరింత కొనసాగించవచ్చంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శనివారం జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన ద్వారా ప్రచార కార్యక్రమాన్ని షురూ చేయనున్నారు.

గత నెలలో బిఆర్ఎస్ అభ్యర్థులను కేసిఆర్ ప్రకటించారు. వైరా మినహా సిట్టింగ్‌లందరికీ టికెట్లు ఇచ్చారు. భద్రాచలంలో తెల్లం వెంకట్రావ్‌ను, వైరాలో మాజీ ఎంఎల్ఏ మదన్‌లాల్ పేరును ప్రకటించారు. మొదట్లో కొంత అసంతృప్తి మొదలైన చివరకు సద్దుమణిగింది. పాలేరు టికెట్ ఆశించి భంగపడిన మాజీ మంత్రి తుమ్మల బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అభ్యర్థిత్వ ఖరారైన వెంటనే అందరూ నియోజకవర్గాల్లో ర్యాలీలు తీశారు. అప్పటి నుండి నేటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల వద్దకు వెళ్తున్నారు.

### ఆత్మీయ సమావేశాలతో పువ్వాడ ముందంజ

అభ్యర్థిత్వ ఖరారైన నాటి నుండి మంత్రి పువ్వాడ ఖమ్మం నియోజకవర్గ ప్రజలను కలుసుకుంటూనే ఉన్నారు. ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ తన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. తాను లోకల్‌గా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డానని, మరో అవకాశమిస్తే అభివృద్ధిని కొనసాగిస్తానని వివరిస్తున్నారు. కరోనా సమయంలో తాను చేసిన సాయాన్ని, వరదలొచ్చినప్పుడు బాధితులకు దగ్గరుండి సేవ 2లో..



# దేశానికే దిక్సూచి తెలంగాణ

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు

**మరిపెడ, సెప్టెంబర్ 29(మనం న్యూస్):** భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని వైద్య ఆరోగ్య ,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు,గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 36 కోట్ల రూపాయలతో వంద పడకల నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకు స్థాపన, వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు! రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకున్న పాలకులు లేరన్నారు. ఆంధ్ర పాలకులు తెలంగాణ రాష్ట్రంపై మారుతల్లి ప్రేమ చూపారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై వివక్షత చూపుతూ! ఆంధ్రకు ఎక్కువ నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి 8 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మంజూరు చేసినప్పుడు అదేవిధంగా తెలంగాణకు ఏ ఒక్కటైనా మంజూరు చేశారని ప్రశ్నించారు? ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ను గద్దెనెక్కించేందుకు కార్యకర్తలు ఓ యుద్ధ సైనికుల పనిచేసి స్థానిక ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారి స్థాయిని ఈసారి పెంచుతామని తెలిపారు. నూతనకాళేశ్వరం జిల్లాలతో నియోజకవర్గ ప్రజల కాళ్ళు కడగలేదా అన్నారు. ఆకేరు, మున్నేరు, పాలేరు, వాగులపై 40 చెక్ డాములు కట్టించిన ఘనత టిఆర్ఎస్ పార్టీది కాదనన్నారు. ఒక ఇంటికి ఎదిగిన కొడుకు 2లో..



# 'గృహలక్ష్మి'తో 15500 మందికి లబ్ధి

### – రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
### – లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** గృహలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 15500 మందికి లబ్ధి చేకూరనుందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. నిలువ నీడ లేని నిరుపేదవారి సొంతింటి కలను సాకారం చేయలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గురువారం ఖమ్మం నగరం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి 223 మంది లబ్ధిదారులకు నగరంలోని 17, 18, 24, 42, 43, 46, 49, 50, 52, 53, 55, 56 డివిజన్లలో మంజూరైన గృహలక్ష్మి పథకం మంజూరు ఉత్తర్వుల పత్రాలను మంత్రి పంపిణి చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గానికి 3 వేల మందిని ఎంపిక చేయడం జరిగిందని, ఖమ్మం నియోజక వర్గానికి అదనంగా మరో వెయి మంది లబ్దిదారులకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పునాది లెవల్లో లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్లో లక్ష, నిర్మాణం పూర్తయిన తరువాత లక్ష రూపాయలు మూడు విడతలుగా అందించడం జరుగుతుందని, ఇది నిలవ నీడలేని నిరుపేదలకు గొప్ప అవకాశం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి వర్తింపజేస్తామని, ముఖ్యమంత్రి మానస పుత్రిక గృహ లక్ష్మి పథకమని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతరం ప్రక్రియ అని, తెలంగాణలో సంపద పెంచి, పేదలకు పంచడమే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు, 2లో..

# పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు సిపిఐ పోరాటం

## సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు

**కురవి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి ఇంటి స్థలం దక్కేవరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. కురవి శివారులోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెలను సందర్శించిన తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలు పంచకపోవడం ,పక్కా గృహాలు నిర్మించకపోవడం వల్ల పేదలు ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి గుడిసెలు వేసుకుంటున్నారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించి అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటి స్థలంతో పాటు, గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలకు అర్హులను మరిచి కేవలం గులాబీ పార్టీకి చెందిన వారిని ఎంపిక చేసి పార్టీ పథకాలుగా మార్చడం అన్యాయమని, ఒక్క దళిత బంధు యూనిట్ ఐదుగురికి పంచడం ఇదెక్కడి జీవోనో అర్థం కావడం లేదని, ఓట్లను



కొల్లగొట్టడం కోసం ఈ విధమైన చౌకబారు విధానాలు అవలంబించడం తగదని, అర్హులైన ప్రతి దళితునికి ఒక్కో దళిత బంధు యూనిట్ ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మండల కార్యదర్శి కరణం రాజన్న జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య బూర్గుల కృష్ణ బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు దైద నితిన్ ఏసు మని తదితరులు పాల్గొన్నారు

# మరిపెడ బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు

## – జెండాఊపి ప్రారంభించిన నునావత్ బద్రు నాయక్

**డోర్నకల్, సెప్టెంబర్28(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపడ మండలంలో మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనలో భాగంగా డోర్నకల్ మండలం లోని వెన్నారం, రాముతండా గ్రామంలోని భట్టు తండా, రాముతండా, లకావత్తండాల, తోడేళ్ళ గూడెం, పలు గ్రామాల నుండి భారీగా వాహనాల్లో బిఆర్ యస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ వాహనాలకు జెండా ఊపి రాము తండా గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్, తోడేళ్లగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నునావత్ బద్రు నాయక్ వారు మాట్లాడుతూ మరిపడలో100 పడకల దవాఖాన మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి ప్రజలు భారీగా తరలి రావడం సంతోష కరమని అన్నారు,డోర్నకల్ శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ ఏర్పాటు చేసే ప్రతి సభకు ప్రజలు ప్రేమ తో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తారని అన్నారు వెన్నారం గ్రామం నుండీ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న( బోస్) అధ్యక్షతన భారీగా తరలి వెళ్లిన



బి.ఆర్.ఎస్.శ్రేణులు అభిమానులు,ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ గ్రామ అధ్యక్షుడు నునావత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్కే బాజీ, ముఖ్య నాయకులు రత్నావత్ చంద్రకాంత్ గ్రామ ఉపసర్పంచ్ సోమ్లా నాయక్, ఎంపిటిసి శారదా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ బాలాజీ, నునావత్ రమేష్, విద్యా కమిటీ చైర్మన్ గుగులోతు రాంబాబు, బానోతు రాంబాబు, రాంబాబు, బానోత్ హథిరామ్, బానోత్ సక్రు, చిన్న, బాలకృష్ణ, లకావత్ వెంకన్న, లకావత్ వెంకన్న, లకావత్ బాలు, రాంబాబు, రామారావు,ఈ కార్యక్రమంలో బి తదితరులు పాల్గొన్నారు



# హరీష్ రావు సభకు భారీగా తరలి వెళ్లిన ప్రజలు

## – జెండాఊపి ప్రారంభించిన ఎంపిపి

**దంతాలపల్లి, సెప్టెంబర్28(మనం న్యూస్):** మరిపెడ మండలంలో జరిగిన మంత్రి తన్నీరు హరీష్ రావు సభకు దంతాలపల్లి మండలం లోని రామంజపురం, వేములపల్లి, దొనకొండ, పెద్దముప్పారం రెపోని పలు గ్రామాల నుండి భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు. బిఆర్ యస్ శ్రేణుల వాహనాలను దంతాలపల్లి మండల ఎంపిపి వొలాద్రి ఉమా మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడలో100 పడకల దవాఖాన, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి ప్రజలు భారీగా తరలి రావడం సంతోష కరమని అన్నారు. పెద్దముప్పారం నుండీ సర్పంచ్ నూకల హిమబిందు అధ్యక్షతన భారీగా తరలి వెళ్లిన బి యర్ యస్ శ్రేణులు అభిమానులు,ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారాపు వేణు,మండల ప్రధాన కార్యదర్శి గుండగాని యకయ్య,నాయకులు,కిషోర్,మధు, వెంకట్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్,వేములపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, నాయకులు సర్పంచులు వసంత సంజీవరెడ్డి,చొప్పరి ఉప్పలయ్య లింగన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన మైనార్టీ నాయకులు

**పెద్దవంగర, సెప్టెంబర్ 29, (మనం న్యూస్):** మండలంలోని వడ్డెకోత్తపల్లి గ్రామానికి చెందిన మండల మైనార్టీ నాయకులు ఎస్ కే సైదులును గురువారం రోజున మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ ఎవరు తొందరపడి కాంగ్రెస్ లోకి వెళ్ళొద్దని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యత ప్రభుత్వం నిర్వర్తిస్తుందనిన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇన్చార్జి ఎర్రబెల్లి గోపాలరావు, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, నాయకులు లింగమూర్తి, చింతల భాస్కర్, రసాల సమ్మయ్య, ముత్తినేని సతీష్ పాల్గొన్నారు.



# దేశానికే దిక్సూచి..

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి వాడో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు రెడ్యా నాయక్ అలాంటివాడు అన్నారు మున్సిపాలిటీలకు వలసలు వచ్చి పోయే పార్టీ నేతల మాటలు వినవద్దని, అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ఉరకలు పెట్టిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో మంత్రులు గ్రామీణ నీటిపారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, మైబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు .కవిత, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యేహరిప్రియ, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ,ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్రావు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు, నియోజకవర్గంలోని జెడ్పిటిసిలు, మున్సిపాలిటీ చైర్ పర్సన్లు, సొసైటీ చైర్మన్లు, వివిధ మండలాల ఎంపీపీలు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో ప్రజల్లోకి....

(మొదటి పేజీ తరువాయి)

చేసిన విధానాన్ని మరిచిపోవద్దని గుర్తు చేస్తున్నారు. ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లలో సిసి రోడ్లు వేయిస్తున్నారు. దీంతో పట్టణానికి ధీటుగా రఘునాథపాలెం మండలాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే మంచుకొండలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. ఇటు రేగులచెలకలోనూ అభివృద్ధి పనులు చేపట్టారు. కోట్లాది రూపాయలు మండల అభివృద్ధికి కేటాయించారు.

**అన్ని నియోజకవర్గాల్లో గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ**

గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇళ్ల మంజూరు పత్రాలను ఎంఎల్ఏలు పంపిణీ చేస్తున్నారు. కొత్తగూడెంలో వనమా సుమారు 700 మందికి పైగా ఇళ్లస్థలాలు పంపిణీ చేశారు. ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గణేష్ ఉత్సవాల్లో ఎంఎల్ఏలు పాల్గొని పార్టీశ్రేణులను ఉత్సాహపరిచారు. వైరాలో ఎంఎల్ఏ రాములు నాయక్‌ను, మదన్‌లాల్‌ను ఐక్యపరిచినా ఇంకా కింది స్థాయిలో కార్యకర్తలు ఇమడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. చివరి నిమిషాల్లోనైనా తన పేరు ఖరారు అవుతుందనే ఆశల పల్లకిలో ఎంఎల్ఏ రాములు నాయక్ ఉన్నారు.

**రేపు కేటిఆర్ పర్యటన**

రేపు జిల్లాలో మంత్రి కేటిఆర్ పర్యటన ఉంది. ఖమ్మం, భద్రాచలం, సత్తుపల్లిలో ఆయన కార్యక్రమాలు ఉంటాయని పార్టీ శ్రేణులు తెలిపాయి. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించే అవకాశముంది. ఇప్పటి వరకు భద్రాచలం అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం ఈ సారి ఎలాంటి హామీలు ఇస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

# 'గృహలక్ష్మి'తో 15500 మందికి లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)

రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, బిసి బంధు, ఆసరా పెన్షన్లు, వంటి సంక్షేమ పథకాల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ కమీషనర్ మాలిశ్వరి, కార్పొరేటర్ రాపర్తి శరత్, బుర్రి వెంకట్ కుమార్, పగడాల శ్రీవిద్య నాగరాజు, మోతారపు శ్రావణి, పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, ధనాల రాధ, మందడపు లక్ష్మి మనోహర్, కమర్తపు మురళీ, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి రావు, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, దండా జ్యోతి రెడ్డి, మక్బూల్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

## –కుటుంబికు లను ఓదార్చిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

**దంతాలపల్లి, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** మండలం గున్నేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తీకుల బక్కయ్య(65) మరిపెడ బంగ్లా లో బారస సభ కు వెళ్లి వస్తుండగా మార మధ్యలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు ఖమ్మం–వరంగల్ హై వే



బీరిశెట్టి గూడెం సమీపంలో లారీ డి కొనగా మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డి యస్ రెడ్యానాయక్ వెంటనే ఆస్పత్రికి తరలించగా అక్కడకు హుటా హుటిన చేరుకొని మృతుడి పార్థివ దేహమును చూసి కుటుంబీకుల ను ఓదార్చారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆదుకుంటామని అన్నారు

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి:సీఐటీయూ

**మధిర, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** ఆశా వర్కర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మధిర పిహెచ్సి నందు చెవిలో పువ్వుతో నిరసన తెలిపిన ఆశ వర్కర్లు సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా కార్మికులు గత 18 సంవత్సరాల నుండి గిరిజన ప్రాంతాలలో 24 సంవత్సరాల నుండి మైదాన ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, అంతేకాకుండా గ్రామాలలో అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే మందులను ప్రజలకు అందించడంలో ఆశా వర్కర్ల కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఆశా వర్కర్ల కీలకపాత్ర పోషించి డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అనే ఆశ వర్కర్లకు అవార్డు ప్రకటించింది అన్నారు. ఆశా వర్కర్లకు ఇంత పని చేస్తున్నా 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం లేదని అనేక ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఆశాలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలకు పెంచాలని ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని, పారి దాచుకొని లేని అదనపు పనులను చేయించి రాదని, టీవీ స్పీటం డబ్బాలను ఆశాలతో చేయించే పనులను రద్దు చేయాలని, బేబీ లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,



ఆశాలకు పనిభారం తగ్గించి చాప్చార్జ్ విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న పి ఆర్ సి ని ఏరియాస్ ని వెంటనే విడుదల చేయాలని, కేంద్ర చెల్లించిన కరోనా రిస్క్ అలివేషన్స్ నెలకు 1000 చెప్పిన 16 నెలల బకాయి డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల సిస్టర్లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన యూనిఫామ్ను అందించాలని, కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అధికార వేదికలను అరికట్టాలని, ఆశాలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో సిజరన్స్ చేయాలని, నగర ప్రభుత్వ ఆసుపత్రికి గైకాల లిస్ట్ ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, లేని ఆడలా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పడకంటి మురళి, సీఐటీయూ మండల నాయకులు వడ్రానపు మధు, ఆశా వర్కర్లు సృజన, లక్ష్మి, అరుణ, సుజాత, భారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సర్టిఫికెట్స్ అందించిన చైర్పర్సన్ మొండితోక లత



**మధిర, సెప్టెంబర్ 28(మనం న్యూస్):**మధిర మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ జిలుగుమాడు నందు జన శిక్షణ సంస్థ వారి ద్వారా కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు కోఆప్షన్ సభ్యులు రాఘవరావు ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత మరియు మున్సిపల్ కమిషనర్ రమాదేవి గురువారం అందజేశారు. సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ లతా జయకర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చేతి వృత్తి అయిన టైలరింగ్ లో శిక్షణ పొంది సర్టిఫికెట్ అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, డిప్లొమా, యంబిఏ ఫ్యాకల్టీ మెంబర్స్ కు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం మూడు రోజులు నిర్వహించే ప్రోగ్రాం గురువారం ప్రారంభం అయింది.. ఈ ప్రోగ్రాం ను ఎం . సప్తగిరి బోధనా శాస్త్రంపై మాట్లాడుతూ అధ్యాపకులకు సంబంధించిన వృత్తిపరమైన అభివృద్ధికి శిక్షణను కలిగివుండవలసి ఉంటుంది. అయితే అధ్యాపకుల అభివృద్ధి, వృత్తిపరమైన అభివృద్ధి రెండూ అధ్యాపకుల కోసం కొనసాగుతున్న వృత్తిపరమైనదని చెప్పవచ్చును.అధ్యాపకులు స్వీయ-నిర్దేశిత అభ్యాస వృత్తిపరమైన అభివృద్ధిని కొనసాగించవచ్చు. అధ్యాపకుల అభివృద్ధి అత్యాధునిక బోధనా పద్ధతులతో ఉపాధ్యాయులను సిద్ధం చేస్తాయి. వారు సమర్థవంతమైన విద్యను అందించడానికి సాంకేతికతను ఉపయోగిస్తారు.విద్యార్థులు బాగా నేర్చుకొని తద్వారా పరీక్షలలో మెరుగ్గా రాణిస్తారు. ఇది విద్యాలయాలను అగ్రశ్రేణి విద్యాలయాలుగా మార్చడానికి సహాయపడుతుంది. అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేసే మూడు ప్రాథమిక లక్ష్యాలు:బోధనా నైపుణ్యం యొక్క సంస్కృతిని సృష్టించడం లేదా కొనసాగించడం బోధన మరియు అభ్యాసంలో కొత్త కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం వ్యక్తిగత అధ్యాపక సభ్యుల లక్ష్యాలకు పూర్తి సమయం ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమం. విద్యా అధ్యాపకుల అభివృద్ధి వ్యక్తిగతంగా సులభతరం చేయబడిన వర్క్షాప్లు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ యొక్క ప్రధాన రూపాలు. తరచుగా కోర్సు రూపకల్పనను మెరుగుపరచడం, మూల్యాంకన పద్ధతులు నేర్చుకోవడం వినూత్న బోధనాశాస్త్రం ఉంటాయి. విద్యాలయాలు అధ్యాపకుల అభివృద్ధికి ప్రధాన ప్రాధాన్యత ఉండాలి. అధ్యాపకుల అభివృద్ధిని 'విద్యాఅభివృద్ధి' అని కూడా పిలుస్తారు.ఇందులో బోధన కేంద్రాలు వంటి సేవలను కూడా సూచిస్తాయి. మరియు ఎఫ్డీసీ ల లక్ష్యాలు బోధనా మెరుగుదలలతో పాటు లక్ష్యాలలో అధ్యాపకుల వృత్తి పురోగతి, వృత్తిపరమైన లేదా ఫీల్ సందర్భాలలో బోధనతో ముందుకు తీసుకెళ్లడానికి వారి అధ్యాపక అభివృద్ధి ప్రయత్నాలను కలిగి ఉండాలి. అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలు అత్యాధునిక బోధనా పద్ధతులతో ఫ్యాకల్టీని సిద్ధం చేస్తాయి. వారు సమర్థవంతమైన విద్యను అందించడానికి సాంకేతికతను ఉపయోగిస్తారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ,



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు, కళాశాల డైరెక్టర్ డాక్టర్.చెన్నుపాటి.విజయకుమార్ మాట్లాడుతూ 'అధ్యాపకుడు' అంటే నిరంతర అభ్యాసకుడు అని కూడా అనవచ్చు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిచాలంటే నిరంతరం సాధన చేయటం తప్పనిసరి సూచించారు, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కె.వి జవహర్ , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, యంబిఏ విభాగాధిపతి డాక్టర్:డి.యన్.వి.కృష్ణారెడ్డి , ఫ్యాకల్టీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చావగాని సైదులు భౌతిక యానికి నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** పిండిప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు చావగాని సైదులు ఆకస్మిక మృతి చెందాడు. మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సైదులు టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్ సైదులు చావాగాని సైదులు భౌతికయాన్ని సందర్శించి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సైదులు లేని లోటు పార్టీకి తీరనిలోటని వారి కుమారుడు ఉపేందరు ఆ కుటుంబం అంతా కూడా పార్టీకి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు దొండేటి ఆనందరావు రామన బోయిన రవి దొండేటి నిర్మల్ రావు మల్లెబోయిన యాదగిరి ఉపేందర్ పప్పుల ఉపేందర్ నాగటి సురేష్ పప్పుల ప్రసాద్ తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కీం వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే పతనం తప్పదు

- పండుగల వేళ మహిళా వర్కర్లను శిభిరాలకే పరిమితం చేస్తారా
- డిమాండ్లు పరిష్కరించి సమ్మెలను నివారించండి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (మనంప్రతినిధి):** ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్, చిల్డ్రన్ పార్కు ఎదుట సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరసన శిభిరాన్ని కూనంనేని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పాలనలో ఏ ఒక్క ఉద్యోగి సంతోషంగా లేరని, వారి న్యాయమైన డిమాండ్లు, సమస్యలు పరిష్కరించకుండా ఏండ్ల తరబడి ప్రభుత్వం ఊడిగం చేయించుకుంటుందని అన్నారు. కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కుల అమలుకోసం, ముఖ్య మంత్రి హామీ నెరవేర్చాలని అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కనీసం చర్చలకు పిలిచి వారి సమస్యలు తెలుసుకోవాలన్న కనీస జ్ఞానం కేసీఆర్కు లేకపోవడం బాధాకరమన్నారు, ఎందుకోసమేనా స్వరాష్ట్రాన్ని సాధించుకున్నది ప్రశ్నించారు. పండుగలవేళ మహిళా వర్కర్లు కుటుంబాలను వదిలి రోడ్లపై ఆందోళనలు చేయాల్సిన దుస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి న్యాయమైన సమస్యలు, డిమాండ్లు పరిష్కరించడం ద్వారా సమ్మెలను నివారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై శ్రీనివాసరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి డి.వీరన్న, అంగన్వాడీ, ఆశా విభాగాల సిబ్బంది కళావతి, పద్మావతి, శైలజ, జయ, లక్ష్మి, మనీలా తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఏరియర్స్ చెల్లించాలి

**మణుగూరు, సెప్టెంబర్ 28 (మనం న్యూస్) :** మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు చెల్లించాలని బడ్జెట్లో నిధులు కేటాయించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ ఉప్పతల నరసింహారావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజనం కార్మికులు యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు కొత్త మెనూ సవరించాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని హెచ్చరించారు గుడ్లకు అదనంగా బడ్జెట్ కిరాయించాలన్నారు అక్రమ తొలగింపులు అరికట్టాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు ప్రమాద బీమా పిఎఫ్, ఈ ఎస్ ఈ సౌకర్యం కల్పించాలన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం అరుణ, ఎన్ శైలజ, యు రాణి ,ఎస్ పద్మ ,నాగమ్మ మణెమ్మ ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేశుని శోభాయాత్ర

### ... ప్రారంభించిన గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కె వి రంగాకిరణ్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (మనంప్రతినిధి):** కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం శ్రీ విజయ విఘ్నేశ్వర (గణేష్ టెంపుల్) ఆలయంలో గణేశుని శోభాయాత్ర ను ప్రత్యేక పూజలతో కొత్తగూడెం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ , కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ , గౌరవ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్ ప్రారంభించారు. గణేష్ టెంపుల్ నుంచి శోభాయాత్ర ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ, ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషకరమైనదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరుపుకోవాలని కోరారు. కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా ఆనవాయితీగా శ్రీ విజయ విఘ్నేశ్వరుని ఆలయ గణేశుని నవరాత్రి పూజలు నిర్వహించుకున్న తర్వాత నిమజ్జన కార్యక్రమంలో ఘనమైన శోభాయాత్రగా గణేష్ టెంపుల్ నుండి ప్రకాశం స్టేడియం వరకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ



సభ్యులు ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు యెర్ర కామేష్, శ్రీమణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్ స్వామినాథన్ మరణం పట్ల ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం బ్యూరో) :** భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ మరణం పట్ల బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వామినాథన్ పరిశోధనలతో దేశంలోని ఆహార కొరతను తీర్చారని కొనియాడారు. ఆయన కృషి వల్ల దేశీయంగా ఆహార స్వయం సమృద్ధి సాధించామని తెలిపారు. ఆయన పరిశోధనలతో అధిక దిగుబడులు సాధించడం ద్వారా రైతుల ఆదాయం మెరుగుపడిందని,స్వామినాథన్ గారి మృతి భారతీయ వ్యవసాయ రంగానికి తీరని లోటు అని అన్నారు.ఆయన భవిష్యత్ తరాలకు మార్గదర్శి అన్నారు. ఆయన సూచనలను సీఎం కేసీఆర్ పాటిస్తూ వ్యవసాయ రంగాన్ని సుసంపన్నం చేశారని పేర్కొన్నారు. స్వామినాథన్ సేవలు యావత్ రైతులోకం ఎన్నటికీ మరువదన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.

# కాంగ్రెస్ గ్యారంటీలతో బిఆర్ఎస్ ముగింపు

### -- ఇంటింటికి గ్యారంటీ కార్డుతో రామ్మూర్తి నాయక్

**కారేపల్లి రూరల్, సెప్టెంబర్ 28, (మనం న్యూస్):** తుక్కుగూడ సభలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలు అధికారానికి రాచ బాటలు వేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముగింపు పలకనుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. గురువారం మండలంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా, ఆలియా తండా, పోలంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను ఇంటికి తిరుగుతూ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మాటలు నమ్మి మోసపోయే ప్రజలు లేరని అన్నారు. ఇటీవల జరిగిన తుక్కుగూడ సభతో యావత్ తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వనున్న విషయం స్పష్టమైందన్నారు. ప్రజారంజక పాలన కావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని, ఎన్నికల హామీలలో ప్రకటించిన ప్రతి పథకం అమలు చేసిన చరిత్ర కేవలం కాంగ్రెస్ కే ఉందని, రాబోయే ఎన్నికలలో సైతం ప్రస్తుతం ప్రకటించిన అన్ని రకాల డిక్లరేషన్లతో పాటు ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు పథకాలను సైతం అమలు చేస్తామని అన్నారు. గిరిజన నియోజకవర్గాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ కే ఉందని, నేడు పోడు భూములను స్వేచ్ఛగా



వ్యవసాయం చేసుకుంటున్నారంటే నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన అటవీ హక్కుల చట్టంతోనే సాధ్యమైందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ ఇచ్చిన పట్టాలను పక్కకు నెట్టి భూములను లాక్కొని వాటిలో కొంతమేరకు మాత్రమే పట్టాలు కల్పించి గొప్పలు చెబుతున్నారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని కాంగ్రెస్ అధికారంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో సంతోషం వెల్లి విరుస్తుందన్నారు. రాబోయే కాలం అత్యంత క్లిష్టంగా ఉంటుందని ప్రతి ఒక్క కార్యకర్త, ఓటరు అప్రమత్తంగా ఉంటూ ప్రలోభాలకు లొంగకుండా తమ భవిష్యత్తుకు అండగా నిలబడే కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. కాగా రామ్మూర్తి నాయకు పథకాలను వివరిస్తున్న సందర్భంలో మహిళలంతా కాంగ్రెస్ కే మద్దతు తెలుపుతామంటూ నినాదాలు చేశారు. అభయ హస్తం, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, యువవికాసం, చేయూత పథకాలతో రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఇంటికి లబ్ధి చేకూరాలని ఉందని ఈ పథకాలు అందరికీ పారదర్శకంగా అందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావడం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ ఆదివాసి చైర్మన్ వాంకుడోత్ గోపాల్ నాయక్, నాయకులు దారావత్ బద్రు నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు, వీరన్న, లత, రాజేష్, హనుమా, భూక్యా తారా చంద్, లలిత, వీరన్న, బిచ్చు, చందా తదతరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ అధికారులతో 'రేగా' ప్రత్యేక సమావేశం

### ... పలు అభివృద్ధి పనులపై సమీక్ష



**మణుగూరు, సెప్టెంబర్ 28 (మనం న్యూస్) :** మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు ఐటీడీఏ అధికారులతో ప్రత్యేక సమావేశమయ్యారు. పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరి తగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ తానాజీ, డిఈ రాములు, ఏఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

### ... ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
### ....సంక్షేమ పథకాల అందించటంలో దేశంలోనే నెంబర్ వన్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 28(మనం న్యూస్ ):** సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు పరచటంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఇతర రాష్ట్రాల్లో కంటే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలో స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సత్తుపల్లి మండలం పరిధిలోని గృహలక్ష్మి లబ్ధిదారుల మంజూరి ఉత్తరాల పంపిణీ లోఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో ఇతర రాష్ట్రాల్లో కంటే ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలు ఉన్నత స్థితికి ఎదగాలని లక్ష్యంతో మహిళల పేరు మీద గృహలక్ష్మి పథకం ద్వారా పేదవాడి ఇంటి సొంత కలను నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రాబోతుందని, ప్రజలందరూ కేసీఆర్ వెంటే ఉన్నారని, మళ్లీ కేసీఆర్ను ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు, గృహలక్ష్మి లబ్ధి దారులు వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టి సొంత ఇంటి కల సాకారం చేసుకోవాల న్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు విడతల వారీగా 3 లక్షల



రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోకి జమవుతాయని తెలిపారు, అనంతరం 589 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరి ఉత్తరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, జడ్పిటిసి సభ్యులు రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి, ఎంపిటీసీల సంఘం మండల అధ్యక్షులు తుంబూరు కృష్ణారెడ్డి, గ్రామపంచాయతీల సర్పంచులు ఎంపిటీసీలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గృహ లక్ష్మీ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,......

# గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు విఘ్నాలు తొలగాలని పూజించి కొత్తగూడెం గణేష్ శోభాయాత్రను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గురువారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో గణేశుడికి ప్రథమ పూజ చేసి, గోదావరిలో నిమజ్జనానికి బయలుదేరిన గణపతి విగ్రహాలకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా జెండా ఊపి సాగనంపారు. ఈ యొక్క కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ బాధావత్ శాంతి,నాయకులు కాసుల వెంకట్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, గణేష్ టెంపుల్ గుడి చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు, కౌన్సిలర్లు, ఎంపిటిసి లు,కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు,బిఆర్ఎస్ నాయకులు , మహిళా నాయకురాలు, కార్యకర్తలు, శోభయాత్ర



కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పూజారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బై బై గణేశా ...

**భద్రాచలం ,సెప్టెంబర్ 28 (మనం న్యూస్ )**భద్రాచలంలోని గోదావరి నదిలో నిమజ్జనం చేసేందుకు గణపతి విగ్రహాలు భారీగా కదిలి వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ డాక్టర్ జి వినీత్, భద్రాచలం ఏ.ఎస్.పి పారితోష్ పంకజ్ ధ్వర్యంలో గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో ఇప్పటి వరకు 662 విగ్రహాలను నిమజ్జనం పూర్తి చేశారు. భద్రాచలం పట్టణం మొదలుకొని గోదావరి నది వరకు సిఆర్పిఎఫ్ బలగాలు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. గోదావరి నది వద్ద గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి 6 క్రేనులు 4 లాంచీలు పడవలు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గజ ఈతగాళ్లు పంచాయతీ కార్మికులు, పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పని చేస్తున్నారు. నిమజ్జనంకు గోదావరి వస్తున్న విగ్రహాలను ఒడ్డుపై ఉంచి క్రేనుల ద్వారా లాంచీలో ఎక్కించి గోదావరి నది మధ్యలోనికి



తీసుకువెళ్లి శాస్త్రోక్తంగా నిమజ్జనం చేస్తున్నారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నందు వల్ల గోదావరి స్నాన ఘట్టాల వద్ద స్నానం చేసేందుకు భక్తుల అనుమతిని నిలిపివేశారు.

# దళిత బంధు ఉచిత విద్యుత్ సాధనకు 4న సదస్సు

## కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపెట్ల సత్యనారాయణ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** దళిత బంధు ఉచిత విద్యుత్ సాధనకై ఈ నెల 4 న స్థానిక శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో జరిగే కెవిపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపెట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. సదస్సు జయప్రదం కోరుతూ గురువారం మండలంలోని సదాశివపురం, అనాసాగరం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. దళితవాడలో కనీస మౌలిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎస్సీ కార్పోరేషన్ రుణాల మంజూరిలో లబ్ధిదారులను ఎంపిక చేసి రెండేళ్లు గడుస్తున్న నేటికీ నిధులు మంజూరు చేయలేదన్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో దళితులకు ప్రభుత్వం మంజూరి చేయాల్సిన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని లేని ఎడల దళితులను పెద్ద ఎత్తున సమీకరించి కలెక్టరేట్ ముట్టడి చేపడుతామన్నారు. జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళితవాడకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని చెబుతున్నా ఎక్కడా అమలు కావడం లేదన్నారు. బోదులబండ గ్రామంలో స్మశాన స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడంతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడల దళితులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు పొట్టపింజర స్టాలిన్, పొట్టపింజర నరేష్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కట్టెకుల వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ రావు, ప్రశాంత్, పుల్లయ్య, దీనయ్య, దావీదు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ఎంఎస్ స్వామినాథన్ మరణం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత ఆహార ధాన్యాల కొరతతో దిగుమతులపై ఆధారపడిన సందర్భంలో స్వామినాథన్ గారి పరిశోధనలు, వారి కృషితో దేశీయంగా స్వయంసమృద్ధి సాధించామన్నారు.అధిక దిగుబడులు రాబట్టడం ద్వారా వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతాంగానికి ఆదాయం మెరుగు పడడంలో కూడా స్వామినాథన్ పరిశోధనలు తోడ్పడ్డాయన్నారు.అటువంటి మహనీయులు మనలను విడిచిపెట్టి పోవడం బాధకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా విరాళాలు అందించిన రాయల



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** మండలంలో అజ్మీరా తండా, జల్లేపల్లి సుమారు 5 గ్రామాలకు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు గుగులోతు మోహన్ ద్వారా గణేష్ ఉత్సవ కమిటీ వారికి విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ అజ్మీర బాలాజీ అజ్మీర రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక లడ్డు 27 516/-



**సత్తుపల్లి సెప్టెంబర్ 28(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక బైపాస్ రోడ్డు ముత్యాలమ్మ గుడి సమీపాన శ్రీ వరసిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలతో పాటు స్వామి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, అనంతరం నవరాత్రి ఉత్సవాలలో గణనాధుని చేతిలో పూజలందుకున్న 11 కేజీల లడ్డునువేలం పాట లో గద్దం ప్రతాపరెడ్డి 27516/- దక్కించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గణపతి చేతిలో ఉన్న లడ్డూను ప్రతాపరెడ్డికి అందజేశారు, ఆలయం కమిటీ సభ్యులకు ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కోదండరామ స్వామి దేవాలయానికి రూ.లక్షన్నర విరాళం

**మధిర, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన చుంచు అమరయ్య తిరపతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు,



కోడలు చుంచు వెంకటేశ్వర్లు ఆజాద్- దుర్గ దంపతులు దెందుకూరు రామాలయ అభివృద్ధికి లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును దేవాలయం చైర్మన్ చల్లా వెంకటేశ్వరరావు కి అందచేశారు. దేవాలయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో సహాయం అందించిన చుంచు ఆజాద్-దుర్గా దంపతులు ను వారి కుటుంబ సభ్యులు చుంచు విజయ్ దంపతులకు బొజ్జి దంపతులకు దేవాలయ చైర్మన్, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి బంధు వర్గం గుర్రం వీరప్రసాద్, గుర్రం గోపాలకృష్ణ జొన్నలగడ్డ తులసి, గ్రామ పెద్దలు కొల్లూరు శ్రీనివాసరావు, గుర్రం భాస్కరరావు, అమీర్నేని వెంకటేశ్వరరావు, కొల్లూరు కోటయ్య, గుర్రం అచ్చయ్య కొల్లూరు బాబు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, పగిడిపల్లి రాములు, పుల్లయ్య, ఉద్దండు, యుగంధర్,బుగ్గవీటి కిరణ్, వాసిరెడ్డి సీతాపతి, బాజా నరసింహారావు, కందుకూరు నాగబాబు, శ్రీనివాసరావు, మరియు వారి మనవడు చుంచు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల వేగుచుక్క యువతకు మార్గదర్శి భగత్ సింగ్

... డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాసాల నవీన్ ... ఏఐవైఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లబోయిన ఉపేందర్

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం నేటి యువతకు మార్గదర్శి విప్లవ నేత భగత్ సింగ్ అని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాసాల నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెపోయిన ఉపేందర్ అన్నారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో యువ రక్తంతో దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన త్యాగశీలి అన్నారు. నేటి యువతకు ఆదర్శప్రాయుడే కాకుండా రోల్ మోడల్ గా నిలిచారన్నారు. విప్లవనేత జయంతిని పురస్కరించుకుని పాలకుల వినాశకర విధానాలపై గళం విప్పేందుకు యువత నడుం బిగించాలన్నారు. సువిశాల భారతదేశంలో 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ రాష్ట్రం రాయల్పూర్ జిల్లా బంగా ప్రాంతంలో భగత్సింగ్ జన్మించారన్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన యువకిశోరం ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో స్వాతంత్ర్య పోరాటానికే వన్నె తెచ్చి దేశాన్ని ఉత్తేజింపజేశారన్నారు. తన 13వ ఏటనే దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రభావితుడై. స్వాతంత్ర పోరాటంలో విప్లవం వర్ధిల్లాలి, శ్రామికవర్గం వర్ధిల్లాలి, సామ్రాజ్యవాదం నశించాలి, సోషలిజం వర్ధిల్లాలనే నినాదంతో 23 ఏళ్లకే ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఆయన మరణం వృథా కాదని భగత్సింగ్ వంటి మహోన్నత ఆదర్శప్రాయుని స్ఫూర్తిని నేటి యువత స్మరించుకుంటేనే చాలదన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో అవినీతి, మతోన్మాదం, అశ్రితపక్షపాతంతో నిండిపోయిన మన పాలకుల విధానాలకు వ్యతిరేకంగా. అందరికీ విద్య, ఉపాధి సాధన లక్ష్యంగా, దేశ సంపదను ప్రజలందరికీ చెందేలా ఉవ్వెత్తున ఉద్యమించడమే భగత్సింగ్ లాంటి విప్లవ కిశోరాలకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బొడ్డు మధు శ్రీకాంత్



హరిప్రసాద్ శ్రీను సిపిఐఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఏటుకూరి రామారావు పగిడికత్తుల నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర నాయకుడు శాంతినగర్ సర్పంచ్ బద్దం కృష్ణ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి సితారాములు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మారిశెటి వేంకటేశ్వరరావు, ఏఐవైఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సహాయ కార్యదర్శి ఆలేటి మహేష్, మండల కౌన్సిల్ సభ్యులు కుంచెం భిక్షం, పోలంపల్లి నారాయణ, నాయకులు కృష్ణ, వంశీ, నాగరాజు, వేణు, రుష్ల, బాలాజి, పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి

...సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

**భద్రాచలం ,సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ):** దేశ స్వాతంత్రం కోసం చిరుప్రాయంలోనే ఉరుకంభం ఎక్కిన త్యాగధనుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ పోరాట వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని, నేడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం సాగించాలని, మతోన్మాద రాజకీయాలను కూకటి వేళ్ళతో సమూలంగా నాశనం చేయాలని అదే భగత్ సింగ్ కు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 116 వ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణం పాత మార్కెట్ సెంటర్ నందు భగత్ సింగ్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బి వెంకటరెడ్డి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గడ్డం స్వామి మాట్లాడుతూ మతోన్మాద రాజకీయాల నుండి ప్రజలను రక్షించడమే నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ



పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, జి. లక్ష్మీకాంత్, ఎన్ నాగరాజు, పార్టీ నాయకులు కె సత్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# 1న బ్రిలియంట్ స్కూల్‌లో నవోదయ మోడల్ పరీక్ష

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామం లో గల బ్రిలియంట్ స్కూల్ గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ లో సీట్లు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరం కూడా 2023-2024 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష రాయ బోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుట కు మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు అక్టోబర్ 1న ఆదివారం ఉదయం 9:30 ని: లకు బ్రిలియంట్ స్కూల్‌లో నిర్వహించన ˘న్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ బి.ఎన్.ఆర్ ఒక ప్రక టనలో తెలియజేసారు.



మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రైవేట్, గవర్నమెంట్ స్కూల్ ల లో 5 వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మోడల్ పరీక్ష రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరని, పూర్తి వివరాలకు బ్రిలియంట్ స్కూల్ సారపాక సెల్:9866283566, 7675040619 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల పాండవబస్తి లోని శ్రీకృష్ణ దేవస్థానంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఎస్ఐ రాజ్ కుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రసిడెంట్ గోనెల నాని, గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరపల్లి నాగరాజు,బర్ల ముత్యం,బయ్యన శ్రీను,బర్ల నాగరాజు,దేగల సాయికృష్ణ మరియు శ్రీకృష్ణ



యూత్ కమిటీ సభ్యులు,భక్త జనం పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జన మహోత్సవం

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఊరేగింపు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలను స్థానిక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కన్నులపండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఊరూ వాడ ప్రజలతో మమేకమై అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తూ పార్వతీపరమేశ్వరుని



సంద్రమైన గంగానమ్మ ఒడిలోకి చేర్చడానికి భక్తుల కోలాహలం నడుమ శోభయాత్ర విజయవంతంగా జరిగింది. గణేష్ మహారాజ్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా గణనాథుడి మండపంలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి ప్రసాదం లడ్డు వేలంపాటను రూ.33500/-లకు స్వామివారి పట్టుపంచెను రూ.6000/-లకు విజయలక్ష్మి జ్యూలరీస్ ప్రోప్రయిటర్ హరినాథ్ దక్కించుకున్నారు. గణనాథుని 'పూజాకలశం' ను రూ.6500/-లకు సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిపురపు స్వప్న , సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, జక్కం మోహనరావు ,జక్కం సర్వేశ్వరరావు, ముత్యాల కిషోర్, బోల్లు సాంబ, పిల్లలమర్రి గోపి, దుద్దుకురి రమేష్(గురుస్వామి)సిరిపురాపు ప్రసాద్, శేషు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సాగర్, సారథి, ప్రశాంత్, కాశీ, సత్య ప్రకాష్ , సందీప్ నాయుడు, అనిల్ , సతిపండు,అశోక్, మేకల మహేష్ , మేకల పవన్, సందీప్, విష్ణు, భరత్, సాయి,నరేంద్ర, నర్సిహం, బన్ను, పప్పి, నాగా,హరీష్, జక్కం శ్రీనివాస్ లోకల్ యూత్ స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాలుడు కనబడుటలేదు

**భద్రాచలం ,సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ):** టేకులపల్లి మండలానికి చెందిన వీర్య తండాకు చెందిన 14 సంవత్సరాల బాలుడు లాకావత్ గణేష్ భద్రాచలం కు గణేశు నిమజ్జనం వచ్చి తప్పిపోయారు. సుమారు 20 మంది గ్రామస్తులతో గురువారం



ఉదయం భద్రాచలం వచ్చాడు. నిమజ్జనం అనంతరం భద్రాచలంలోని గోదావరి స్నానాల ఘాటు వద్ద గ్రామస్తులతో కలిసి స్నానాలు చేస్తుండగా బానోతు రాంచరణ్, బానోతు గణేష్ ఇద్దరు మాత్రమే ప్రమాదవశాత్తు మునిగిపోతుండగా గమనించిన పోలీసులు ఎన్ డి ఆర్ ఎఫ్ సహకారంతో రిస్క్ చేసి వారిని కాపాడారు. సుమారు 15 నిమిషాల తరువాత అట్టి గ్రామస్తులలో ఒకరైన లాకావత్ గణేషు కనబడుటలేదని తెలిపినారు. భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా కనబడినట్లైతే భద్రాచలం పోలీసు వారికి సమాచారం అందించగలరని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,భద్రాచలం టౌన్, 8712682106 తెలియజేయాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి

## సిపిఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి

**భద్రాచలం, సెప్టెంబర్ 28( మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో ప్రతి కాలనీలో వందల సంఖ్యలో ప్రజలు జ్వరాల బారిన పడి నానా ఇబ్బందులు పడుతున్నారని పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టణంలో మరింత ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో



భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లుకు సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ప్రతి కాలనీలో రోజు విడిచి రోజు బ్లీచింగ్ చల్లాలని, ప్రతి రోజూ ఫాగింగ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ. బత్తుల నరసింహులు.మీసాల భాస్కరరావు. నాయుడు. చాడ శోభన్. యువజన నాయకులు కొలిపాక శివ.మారెడ్డి గణేష్తదితరులు పాల్గొన్నారు

## బిజెపిలో చేరిన ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు దొర

– పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఈటెల రాజేందర్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 28 (మనంప్రతినిధి):** ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు దొర గురువారం బిజెపి చేరికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. గురువారం శామీర్ పేటలోని ఆయన కార్యాలయంలో ఈటెల రాజేందర్ తెల్లం నరసింహారావు దొరను బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎ వి ఎస్ పి జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు మాట్లాడుతూ, బిజెపి ఆదివాసి ప్రజలు సంక్షేమం పట్ల అనుసరిస్తున్న తీరుకు, ఆకర్షితమై, బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ పిలుపు మేరకు బిజెపిలో చేరానని తెలిపారు. రిజర్వ్ స్థానాలలో సైతం ఆదివాసిలకు సరైన న్యాయం జరగడంలేదని, చట్ట సభల్లో తమ వాణి వినిపించేందుకు, తమ ఆదివాసి జాతి హక్కులను దక్కించుకునేందుకు, ఆదివాసిలు చట్టసభల్లో తప్పకుండా అధిక సంఖ్యలో ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన రిజర్వ్ స్థానం వైరా నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఆదివాసిలకు సముచిత స్థానం దొరకలేదని, ఈ సారి వైరా నియోజకవర్గంలో ఆదివాసిలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. తనను ఆదివాసీ నాయకులు కుర్సం సీతారాములు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆదివాసీ ఉద్యోగ సంఘాలు నాయకులు, ఆధార్ సొసైటీ మరియు ఏఈడబ్ల్యుసి బృందం తనను ఆదినుండి వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. తనకు అండగా నిలబడిన పెద్దల సూచనలు, సలహాలతో భవిష్యత్తులో ముందుకెళతానని, తనకు గుర్తింపునిచ్చిన ఈటెల రాజేందర్ మార్గదర్శకంలో సమస్యలపై పోరాటం చేస్తూ, ఆదివాసీ హక్కుల కోసం పాటుపడతానని పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**మధిర, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** మధిర మండలం చిలుకూరు గ్రామపంచాయతీలో తెలంగాణ సీఎల్పీ నాయకులు ,స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు నిధులనుండి మంజూరైన సుమారు పది లక్షలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మల్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమానూరు సంధ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి, సైదెల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకట కృష్ణ, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మండల నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, యన్నం కోటేశ్వరావు ఎర్రగుంట రమేష్, నిడమనూరు వంశీకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, బండారు మల్లికార్జునరావు, పాముల కోటయ్య, చాపల మడుగు జీవరత్నం, చాట్ల గోపి, చాట్ల వీరయ్య, మంద నాగేశ్వరావు, ఎస్ఎంఎస్ చైర్మన్ చట్టు రాంబాబు, యూత్ నాయకులు జానపాటి శ్రీరాములు, నాగ మురళీకృష్ణ, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ప్రతిరూపం భగత్ సింగ్

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్
### ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి



**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ప్రతిరూపం భగత్ సింగ్ అని ఆయన నిత్య స్మరణీయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ జ్వాలలను రగిల్చి బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీర కిషోరమని ఆయన తెలిపారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ 116వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ నునుగు మీసాల నవ యవ్వనంలో బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి ఈ దేశాన్ని విముక్తి చేయడం కోసం ఆయన ప్రయత్నించారన్నారు. 23 ఏళ్లకే ఉరి తీయబడిన భగత్సింగ్ దేశభక్తికి ప్రతీకగా త్యాగానికి, పోరాటానికి మారుపేరుగా నిలిచారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం శాంతియుత ఉద్యమాలతో రాదని మిలిటెంట్ పోరాటాలే సరైన మార్గమని నమ్మి చివరి దాకా ఆ బాటలోనే పయనించారని ప్రసాద్ తెలిపారు. ప్రజాస్వామ్య భారతం ఇప్పుడు తప్పటడుగులు వేస్తుందని మతం పేర, కులం పేర ప్రజలను విడదీసి లబ్ధి పొందేందుకు మతతత్వ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ప్రసాద్ తెలిపారు. ఇప్పుడు మరింత జాగురుకతతో యువత వ్యవహరించాలన్నారు. అధ్యయనం, చైతన్యం, పోరాటాల లక్ష్యంగా ముందుకు సాగితేనే ఈ ప్రజా స్వామ్యం పరిరక్షించబడుతుందన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువశక్తి పాలకుల అవకాశవాదాల విధానాల కారణంగా నిర్వీర్యం అవుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు యువతను సంసిద్ధం చేయాలని పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పోటు పూర్ణ చంద్రరావు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దోజు శ్రావణ్, సతీష్, శ్రీనాథ్ రెడ్డి, సుకుమార్, నవీన్, శశి, నాగరాజు, నిఖిల్, యామిని, ప్రసన్న, శ్రీలత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## పట్టణానికి ధీటుగా పల్లెల అభివృద్ధి

**...రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**
**రఘునాధపాలెం మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభం**



**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం బ్యూరో):** పట్టణానికి ధీటుగా గ్రామాలను అభివృద్ధి పర్చి సకల మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. గురువారం మంత్రి రఘునాధపాలెంలో రూ.1.20 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం కోయచలక, రేగులచలక గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, డొంక రోడ్లు, హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభించుకున్నామన్నారు. కోయచలక గ్రామంలో సీసీ రోడ్స్ మరియు సీసీ డ్రైయిన్ల కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.30లక్షలు, ఎస్డిఎఫ్ నిధులు రూ.10 లక్షలు, సిఎస్ఆర్ ట్రాన్స్కో నిధులు రూ.17లక్షలు (డొంక రోడ్లు) సుడా నిధులు రూ.3.50 లక్షలతో హై మాస్ట్ లైట్స్ మొత్తం రూ.60.50 లక్షాతో నిర్మించిన పనులను ప్రారంభించారు. రేగుల చలక గ్రామంలో సీసీ రోడ్స్ కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.33.50 (ఎనిమిది రోడ్స్), ఎస్డిఎఫ్ నిధులు రూ.10 లక్షలు(మూడు రోడ్స్), సిఎస్ఆర్ ట్రాన్స్కో నిధులు రూ.13 లక్షలు(రెండు డొంక రోడ్లు) సుడా నిధులు రూ.3.50 లక్షలతో హై మాస్ట్ లైట్స్ మొత్తం రూ.60 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. సిద్దిపేట, సిరిసిల్ల , గజ్వేల్ లో జరిగిన అభివృద్ధి మన ఖమ్మంలో జరిగింది అని స్పష్టం చేశారు. మన ఖమ్మం లో జరిగిన అభివృద్ధి ని చుసి ఇతర జిల్లాలు అనుసరించడం మనకు గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గౌరీ, వైస్ ఎంపిపి గుత్తా రవి, సర్పంచ్ లు మాదంశెట్టి హరిప్రసాద్, రామారావు, వైస్ సర్పంచ్ లు చెరుకూరి పూర్ణ, నున్నా వెంకటేశ్వర్లు, ఆత్మ చైర్మన్ లక్ష్మణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దినేని వెంకటరమణ, మందడపు నర్సింహారావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బలుసుపాటి సుజాత, నాయకులు కుర్రా భాస్కర్ రావు, నున్నా శ్రీనివాస్, చెరుకూరి బిక్షమయ్య, పిన్ని కోటేశ్వరరావు, మందడపు సుధాకర్ తదితరులు ఉన్నారు.

## నేడు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రచార వాహనం పూజ



**కరకగూడెం, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** మండల పరిధిలోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా. కాంతారావు ఎన్నికల ప్రచార వాహనానికి ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు పూజ ఉందని, 11:30 నిమిషాలకు పినపాక మండల పరిధిలోని దుగ్గినపల్లి గ్రామంలో ఆయన పర్యటన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు,ఎంపీటీసీలు అనుబంధ సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు



**రఘునాథపాలెం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** భగత్ సింగ్ స్ఫూర్తితో అవినీతి అక్రమాలకు,అన్యాయాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని, బీజేపీ, మోడీ కి నిజమైన దేశ భక్తి ఉంటే భగత్ సింగ్ కి ఎందుకు భారత రత్నని ప్రకటించలేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ ప్రశ్నించారు. భగత్ సింగ్ 116వ జయంతిని పురస్కరించుకుని డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ ఆధ్వర్యంలో స్థానిక చిమ్మపుడి గ్రామంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెల్ల దొరలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ వీరోచిత పోరాటం చేశారని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏండ్ల అతిచిన్న వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప విప్లవ పోరాట యోధుడని కొనియాడారు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్లో చేరి దానికి అనుబంధంగా భారత నవజవాన్ సభను స్థాపించి దేశంలోని యువతకు స్వాతంత్ర్యం అవశ్యకతను నూరిపోశారని వివరించారు. అలాంటి గొప్ప వ్యక్తి చరిత్రను లేకుండా చేసేందుకు నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కర్ణాటకలో బీజేపీ సర్కారు భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తీసేసిందని చెప్పారు. ఈ నేపథ్యంలో భగత్ సింగ్ స్ఫూర్తితో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ,సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. పాఠ్య పుస్తకాల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని కేంద్రానికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ నాయకులు దొంతం.గణేష్,జోనెబోయిన.నవీన్, సందీప్,షేక్.నఫీర్,శెట్టి.నరేష్,బండి.సతీష్,సాయి,నీలం.శ్రీరామ్, సచ్చు.దిలీఫ్, బొడ్డుపల్లి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా స్ఫూర్తితో మనువాదంపై పోరాడాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు
### కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాషువా 128వ జయంతి వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** నవయుగ కవి చక్రవర్తి అయిన గుర్రం జాషువా స్ఫూర్తితో నేడు పెచ్చరిల్లుతున్న మనువాదంపై యువత పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్, జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ లు పిలుపునిచ్చారు. గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని సంఘం జిల్లా కార్యాలయంలో గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా జరిగిన సభలో వారు మాట్లాడుతూ నవయుగ విశ్వకవిగా తన కలం ద్వారా గుర్రం జాషువా 'గౌరవం అనేది కులానికా..? లేక కలానికా'? అని ప్రశ్నించారు. నిమ్నజాతుల కన్నీటి నీరదమును పిడుగులై దేశమును కాల్చివేయుమని తన కవిత్వంలో హెచ్చరించాడు. తన కాలంలో సాంఘిక దురాచార తుఫాను గాలులను మొక్కవోని దీక్షతో ఢీకొన్న దీశాలి జాషువా అని అన్నారు. నేటి కవులు, కళాకారులు, యువత గుర్రం జాషువా అడుగుజాడల్లో నడిచి కుల,మత ఛాందసవాదాలకు వ్యతిరేకంగా తమ కవితల ద్వారా, పోరాటాల ద్వారా సమాజాన్ని మేల్కొల్పాలని కవులు, కళాకారులకు, యువతకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరీకంటి చిరంజీవి, కుక్కల సైదులు, బోట్ల సాగర్, రెడపంగి ప్రకాష్, జోసెఫ్, అఫ్జల్ పాల్గొన్నారు.

# పతానపు ప్రసాద్ దశదిన కర్మకు దయాకర్ రెడ్డి హాజరు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** మండలంలోని రాయిగూడెం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ పతానపు నాగయ్య కుమారుడు పతానపు ప్రసాద్ దశదిన కర్మకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం హాజరైయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన ఇరుగుదిండ్ల రాజు ప్రమాదవశాత్తు ఓ కాలును కోల్పోగా అతన్ని పరామర్శించి రూ. 5వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ పర్యటనలో దయాకర్ రెడ్డి వెంట డాల్డా ఛైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, బోయిన వేణు, నంబూరి నరేష్, షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# ఎఐటియుసి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా క్లైమెంట్

**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా, ఖమ్మం కార్పొరేటర్, సిపిఐ నాయకులు బిజి క్లైమెంట్ ఎన్నికయ్యారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్న క్లైమెంట్ తమిళనాడులోని తిరువళ్లూర్లో జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో జాతీయ కౌన్సిలు ఎన్నికయ్యారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజాలంతో పనిచేసిన బిజి క్లైమెంట్ ఏఐఎస్ఎఫ్ నాయకునిగా పని చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, ఏఐటియుసి జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్లో కార్పొరేటర్గా రెండుసార్లు ఎన్నికయ్యారు. క్లైమెంట్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు. ఈ



సందర్భంగా క్లైమెంట్ మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటాలకు పునరంకితం అవుతామన్నారు. పాలక వర్గాలు కక్ష పూరిత వైఖరిని అవలంభిస్తున్నాయన్నారు. కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్నాయని దీనికి వ్యతిరేకంగా కార్మికులను సంఘటిత పరిచి బహుముఖ పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు.

### జాషువా అవార్డ్ అందుకోవడం గర్వ కారణంగా ఉంది....

## విశ్రాంత ఆచార్యులు, ప్రముఖ కవి, విమర్శకులు కొలకలూరి ఇనాక్



**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** అణగారిన వర్గాల గొంతుక, సబ్బండ వర్గాల బాధల్ని తనదైన శైలిలో స్ఫూర్తివంతంగా రాసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరిట ఏర్పాటు చేసిన 'మన కాలపు జాషువా' అవార్డ్ అందుకోవడం గర్వకారణం గా ఉందని విశ్రాంత ఆచార్యులు, ప్రముఖ కథకుడు, విమర్శకులు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జెడ్పీ మీటింగ్ హాల్ లో గుర్రం జాషువా 128 జయంతి సందర్భంగా ఖమ్మం జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కొలకలూరి ఇనాక్ కు 'మన కాలపు జాషువా' అవార్డ్ ను అందజేశారు. తెలుగు సాహిత్యంలో ధిక్కార స్వరం, కుల వివక్షను స్వయంగా ఎదుర్కొని బ్రాహ్మణీయ భావజాలాన్ని తిరస్కరించిన కవి గుర్రం జాషువా ఈనాటి సమాజానికి బడుగు బలహీన వర్గ చైతన్య స్ఫూర్తి ప్రదాతగా కొనియాడారు. ఖమ్మం తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రను కలిగి ఉన్నారన్నారు. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు , కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు జాషువా వేదిక ద్వారా సాహిత్యాన్ని మరింత ప్రజలకు చేరువ చేయడం అభినందనీయమన్నారు.. గౌరవ అతిథులుగా పాల్గొన్న ఉస్మానియా తెలుగు శాఖ శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కొలకలూరి ఇనాక్ బహుజనులు కోసం మన కాలానికి చైతన్యాన్ని ఇచ్చే రచనలు చేసారని ప్రశంసించారు. ప్రముఖ కవి, విమర్శకులు జి.లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ గుర్రం జాషువా పేరిట మన కాలపు జాషువా అవార్డును కొలకలూరికి అందజేయడం తెలుగు దళిత కవిత్వానికి కొత్త స్ఫూర్తిని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన అనేకమంది కవులు, రచయితలు, సామాజికవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సాగుకు బాటలు వేసిన మహనీయుడు స్వామినాథన్

**– ఆయన మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు**
**– తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి**

ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్): హరిత విప్లవం పేరుతో నూతన సాగుకు బాటలు వేసిన మహనీయుడు ఎం.ఎస్. స్వామినాథన్ అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. ఎక్కువ దిగుబడిని ఇచ్చే వరి వంగడాలను వృద్ధి చేయడంలో ఆయన చేసిన కృషి దేశ వ్యాప్తంగా తక్కువ ఆదాయం పొందుతున్న ఎంతో మంది రైతుల జీవితాలను మార్చేసిందని కొనియాడారు. ఆయన మృతి భారతదేశ వ్యవసాయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

## కమల్ నాయక్ మృతికి దయాకర్ రెడ్డి నివాళులు

**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన ధరావత్ కమల్ నాయక్ మృతదేహాన్ని మామిళ్ళగూడెంలోని వారి నివాసంలో పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిన్న వయస్సులోనే మృత్యువు కబలించటం బాధాకరమని విచారం వ్యక్తం చేసారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.